



# పరివర్తన

తొలిరాత్రి! వెండిగ్లాస లో పాలతో మందగమనంతో గది లోకి అడుగుపెట్టింది కవిత. లోపలికి వచ్చీరాగానే వెనుక తలుపు మూసుకుపోయి అం తల గడియపెట్టిన చప్పుడు విని గుండెలో గుబులు కలిగి మెల్లగా కళ్ళెత్తి మంచం వద్ద ఉన్న కుర్చీలో అసహనంగా కూర్చుని తననే గమనిస్తోన్న భర్తను చూసింది. చూసీ చూడగానే సిగ్గు ముంచుకొచ్చింది.

''ఏంటీ! సినిమాలోలా దగ్గర కొచ్చి నడిపించుకు తీసుకురావాలా? ఈ రాకెట్ యుగంలో కూడా సిగ్గు అనేది ఉందా? ప్రాక్టికల్‌గా ఉండడా నికి ప్రయత్నించు. రా'' అన్నాడు భానుప్రసాద్ మంచంపై చెయ్యిపెట్టి చూపుతూ.

ఆ మాటలకి కొంచెం కలవరపడినా తమా యించుకుని మెల్లగా వెళ్ళి పాలు అందించింది. పాల గ్లాసు అందుకుని..

''కాళ్ళమీద పడడాలవీ వద్దు. అవునూ నాగరి కత ఇంతగా పెరిగిపోతున్నా నువ్వేంటీ ఇంకా ఇక్ష్వా కుల కాలంలోలా తయారయివచ్చావూ? ఈ పూలజడ, ఇన్ని నగలు, ఇప్పుడు అవసరమా?''



మేడేపల్లి రంగవల్లి

అంటూ పాలు తాగుతూంటే, గబుక్కున మధ్యలోనే గ్లాసు లాక్కుంది కవిత.

''ఓ... సగం నువ్వు తాగా లని మా అమ్మ చెప్పిందా? తాగు..తాగు'' అంటూ నవ్వాడు.

కవిత మిగిలిన సగం పాలు గడగడా తాగేసి గ్లాసు అక్క డున్న టీ పాయ్‌మీద పెట్టి నిల్చుంది.

భానుప్రసాద్ లేచి మంచం మీద కూర్చుని-

''రా కూర్చో. నెర్వస్‌గా ఉందా? భయమెందుకూ.. మనం భార్యాభర్తలమే కదా... ఊ'' అంటూ ఆమె చెయ్యి పట్టుకులాగి మంచం మీద తన ప్రక్కన కూర్చోపెట్టి ఎడం భుజం మీద చెయ్యి వేసి గట్టిగా నొక్కాడు. అలా చేయడంతో పైట జారింది. జారిపోతూన్న పైటను పైకి లాక్కుంటూ సిగ్గుతో తలవంచుకుని, ముడు ముకుపోయింది కవిత.

''లైటుందనా...'' అంటూ వెళ్ళి లైటార్పి వచ్చి సిగ్గుతో ముడుచుకుపోయి మంచానికి అటువైపుగా ... కున్న కవితను బలంగా ఇటు

తిప్పి-

''ఈ నగలూ...ఈ పూలజడా ఇప్పుడు అం చూశావా. ఎంత టైం వేస్టో చూడు'' అంటు జడను వెనక్కు తోసి నగలన్నీ తీసేసి టీపాం మీద పడేసి ఆమెను పూర్తిగా ఆక్రమించుకుని, రాత్రి అయిందనిపించుకుని పక్కకు తిరిగి పడు న్నాడు అరగంటలో.

ఏం జరుగుతోందో, ఎలా జరుగుతోందో ఆ లింపు చేసుకునేలోపు అంతా చేసి పక్కకు తిరి పడుకున్నాడు.

కవిత పది నిముషాలకు తేరుకుని లేచి బట్ట సరిగా కట్టుకుని భర్త పక్కనే ఇటు తిరిగి ప కుంది.

నిన్ననే పెళ్లైంది. ఈరోజు తొలిరాత్రి! మ మళ్లీ రానిది. ఇంత యాంత్రికంగా, ఇంత ని జంగా, ఇంత ముక్తసరిగా, ఇంత కళావిహీనంగా ఇంత మోటుగా.

''పాటలేమైనా వచ్చేమో...అడుగమ్మా!'' అ పెళ్ళిచూపులనాడు అతనన్న మాటలే మరీ మ గుర్తొచ్చి ఆశ్చర్యపరిచాయి కవితని.

## కొంచెం కష్టమే

**తెలుగులో అవకాశాలు ఎలా వస్తాయో ఎవరికీ తెలియదు. అలా అనుకోకుండా సినిమా ఛాన్స్‌ల్ని చేజిక్కించుకున్న రక్షితని అంతా లక్కీ హీరోయిన్ అంటున్నారు. తాజాగా ఆంధ్రావాలాతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన రక్షిత గ్లామర్ రోజురోజుకీ పెరిగిపోతోందంటున్నారు. మారుతున్న పరిస్థితుల్లో సినిమాల బడ్జెట్ బాగా పెరిగిపోతోందని చెబుతున్న రక్షితకి అన్ని రకాల క్యారెక్టర్లు చేయాలని ఉందంటోంది. 'కొత్తదనం కోసం నేనెప్పుడూ పరితపిస్తాను. దానికనుగుణంగా నేన కాల్షీట్లు ఇస్తాను. కథ, దర్శకుడు నచ్చితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. అయితే ఎక్కువ బడ్జెట్ సినిమాల్లో నటించడం కొంచెం రిస్కే అని ఒప్పుకుంటోంది కూడా.**

★ ★ ★

కవిత పేరుకు త ట్టు భావనా ప్రపంచంలో ఉంటూంటుంది. ప్రతీ విషయాన్ని కళాత్మకంగా, భావుకతతో ఆలోచిస్తూంటుంది. ఓ మోస్తరు డబ్బున్నవా ఏకైక సంతానం. అందుకే అనుకున్నదే తక్షణం అమలుచేసేది ఏ విషయాన్నైనా. తను అలా ఉండడమే కాక తనకు నచ్చిన వాళ్ళూ అలాగే ఉం లనుకుంటుంది. చిన్నప్పట్నుంచీ అలాగే పెరి ంది. చిన్న వయసులో తన తోటివాళ్ళు ఖాళీ స మయాల్లో ఓషన్ పార్కులకో, స్విమ్మింగ్ పూల్స్‌కో వెళ్తోంటే, వీడియో గేమ్స్ ఆడుతోంటే తను మాత్రం ఒంటరిగానైనా... తాటాకు బొమ్మలూ ఎర్రచందనం బొమ్మలూ పెట్టుకుని ఆడేది. కాలేజికెళ్ళే వయసొచ్చాకా చదువుతోపాటూ మంచి మంచి రచనలు చదవడానికిష్టపడేది. బాగా పాటలు పాడేది. ఇంటినిండా ఎన్నో రకాల కేసెట్స్ కొని ేది. పాటలు నేర్చుకునేది. ఎక్కువగా డాబామీద కూర్చుని సాయంసంధ్యను చూడడానికి ఇష్టపడే పూలమొక్కలు పెంచడం హాబీగా పెట్టుకుంది. ంట్లో ప్రతీ గోడనూ, ప్రతీ మూలనూ ఆర్టిస్టిక్‌గా అలంకరించేది. ఏ గది, ఆ గది ప్రత్యేకతను చాటు తున్నట్లు తీర్చిదిద్దేది. డిగ్రీ అయిపోయి రెండేళ్లు య్యాకా తొలిసారిగా ఆమెకు పెళ్ళిచూపులయ్యాయి. ఎప్పుడూ భావనా ప్రపంచంలో ఉండే కవిత ఈ పెళ్లిచూపులను చాలా సంప్రదాయబద్ధంగా పవిత్రంగా భావించింది. పెళ్లికొడుకు భానుప్రసాద్ టెలికం డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు బెంగుళూరులో.

లేత పసుపు రంగు చీర, జాకెట్టుతో, జడలో ఓ మూరెడు కనకాంబరాలతో సింపుల్‌గా ముద్దొగా వచ్చి అతని ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది కవిత. కూర్చోగానే..

''పాటలేమైనా వచ్చేమో అడుగమ్మా!'' అన్న అతని గొంతు విని అతని ఫొటోలోని రూపానికి అతికినట్టుగా బాగుందని మురిసిపోయింది. మురిసి 'ముద్దుగారే యశోద' అన్నమయ్య కీర్తనను ఆలపించింది.

వరుని తరపు వారందరూ ఆమె పాట, ఆమె ప్రవర్తన, ఆమె రూపం, వారి అంతస్తూ చూసి ముగ్ధులైతే...

కవితకు మాత్రం అతని రూపం, అతని గొంతులోని తీయదనం అతను కూర్చున్న తీరూ, ఒకే ఒక్కసారి కన్నెత్తి చూసినప్పుడు అతను తనను చూసిన స్వచ్ఛమైన చూపు.. ఇవి చాలా నచ్చాయి.

అంతే అన్ని పరిస్థితుల అనుకూల వాతావరణంలో కవిత పెళ్ళి భానుప్రసాద్‌తో అయిపోయింది.

అటువంటి తన భర్త ఇలా.. ఆరోజు అతనిని చూసి ఎంతో హుందాగా, భావుకత కలిగి ఉంటాడనుకుంది. కానీ ఇంత యాంత్రికంగా ఉంటాడా? తొలి సమాగమం గురించి ఎన్నో కథల్లో, నవలల్లో, కావ్యాల్లో ఎంతో రమ్యంగా, రసవత్తరంగా చిత్రీకరిస్తారే! అలాంటిది నా జీవితంలో ఇలా ఇంత నిస్తేజంగా జరిగిందేమిటి? అనుకుని బాధపడింది.


★ ★ ★

మూడు రాత్రులు అత్తవారింట్లో అయిపోయాకా తన ఉద్యోగస్థానమైన బెంగుళూరుకు తీసుకువెళ్ళిపోయాడు కవితను భానుప్రసాద్.

విశాలమైన ఫ్లాట్ చాలా బాగుందనుకుంది కవిత. కొత్త కాపురానికి కావలసిన సామాన్లన్నిటినీ సారెగా ఇచ్చారు కవిత పుట్టింటివారు. తనకిష్టమైన పోస్టర్స్, అల్లిన కర్టెన్స్, వాల్ హేంగింగ్స్ అన్నీ తెచ్చుకుంది కవిత తన కొత్త ఇంటిని తీర్చిదిద్దుకునేందుకు. ఓ నాలుగు రోజుల్లో ఇల్లునంతటినీ తనకు నచ్చిన విధంగా సర్దేసింది. భర్త చూసి మెచ్చుకుంటాడని ఎదురుచూసింది. ఓ ఆదివారం నాడు హాల్లో సోఫాలో కూర్చుని కాఫీ తాగుతూ-

''ఏంటీ ఇల్లంతా మ్యూజియం చేశావూ! ఎక్కడ చూసినా గోడలు ఖాళీలేవు. ఇదేమన్నా ఆర్ట్ ఎగ్జిబిషనా?'' అన్నాడు చికాగ్గా.

పొరుగువాళ్ళు, (పక్క వాటా వాళ్ళు) 'కొత్తగా పెళ్ళై వచ్చినా ఎంతో అనుభవమున్నట్టు ఎంతో నేర్పుగా సర్దేవని' అంటుంటే ఇతను వెట



చెప్తున్నాడేమిటో అని ప్రశ్నించుకుంది ...

... బాగా చద ...ంది. అతనికో ... లేదు. సినిమా, షికారు లే ... కనీసం పుస్త కాలు చదివే అలవాటు లేదు. ఎ... సేపూ తిండీ, ... సుఖం, ఉద్యోగం అవే! ... గలు తొమ్మిదికి ... వెడితే మళ్ళీ రాత్రి ఏడింటి వచ్చేది. తనతో కలిసుండేది కొన్ని గంటలే ...దీ. ఓ వస్తు ప్రలా.. మనసున్న మనిషిగా కాదు

''ఏంటో ఇక్కడ సూ ...్యోదయాలూ, సూర్యాస్తమయాలూ కన్పించవు'' అంది ఓరోజు భోజనాలప్పుడు ఏదో మాట్లా ...ద్దామని ఉపోద్ఘా తంగా.

''వాటిని చూస్తూ ఒళ్ళు మ ...చే టైం ఇక్కడి వాళ్లకుండదు'' అన్నాడు పెడస ...గా.

''చూస్తే కదా అందం తెలి ...ది'' అంది తల వంచుకుని అన్నం కెలుకుతూ.

''సర్లే త్వరగా రా. పొద్దున్న ... క్యాంప్ ఉంది. త్వరగా లేవాలి. అందుకే త్వ ...గా పడుకోవాలి ఏం...'' అనేసి బెడ్రూంలోకి వె ...పోయాడు.

'వస్తే ఏముంది? మూడు నిమిషాల్లో పని ముగించుకుని అటు తిరిగి ప ... కుంటారు. ఈ ఇంట్లో ఓ జీవి ఉందనీ, దాని ...గోగులేంటనీ, మీకవసరం లేదు కదా మరి' మ ...సులో అనుకుని ఓ నిట్టూర్పు విడిచి వంటగది ...సి వెళ్లింది.

ఏరోజుకారోజు కొత్త కొత్త వంటకాలు చేసి పెట్టేది. అతని మెచ్చుకోలు ...సం చూసేది. అతను మౌనంగా తినేసి వెళ్ళి ...యేవాడు తప్ప ఏరోజూ మెచ్చుకోలేదు. బట్టలు ...నే ఉతికి ఆరేసి ఇస్త్రీ చేసేది. ఎప్పటికప్పుడు ...గాస్ పాలిష్ చేసి పెట్టేది. టై దగ్గర్నుంచీ అన్నీ రెడీగా ఉంచేది. ఏరోజూ ఏ విషయంలోనూ మెచ్చుకునేవాడు కాదు. అతనికి పని జరగడమే క...ాలి. స్త్రీ అంటే కేవలం అన్నం వండిపెట్టే, ఇం...్లో పనిమనిషిలా, రాత్రి భోగవస్తువుగా మాత్రమే పనికొస్తుందను కునే యాంత్రికంగా బ్రతి...స్తున్న సగటు సామాన్య మనిషి.

ఇలాంటి పరిస్థితుల్లో భాను ప్రసాద్ చిన్ననాటి స్నేహితుడు కళ్యాణ్ సాఫ్ట్‌వేర్ క...ంపెనీలో పనిచేస్తు న్నవాడు బెంగుళూరుకు ట్రాన్స్...రై వచ్చాడు.

వీళ్లింటికి వచ్చినప్పుడు కవి...ు, కవిత ఆర్టిస్టిక్ బ్రెయిన్‌ను తెగపొగిడాడు. షె...లో ఉండే బుక్స్ కొన్ని కావాలని పట్టుకెళ్లాడు. ...తీ గదినీ చూసి మెచ్చుకున్నాడు.

కవిత అతని మెచ్చుకోలు ...న్నిటినీ స్వీకరిం చింది. సహజంగా గుర్తింపు లభి... చాలా ఆనందం లభిస్తుంది కదా. అలా కళ్...ణ్‌తో పరిచయం ఆమెలోని చైతన్యాన్ని నిద్రలేపిం...

ముందు భానుప్రసాద్‌తో ...ాట్లాడే కళ్యాణ్ రానురా...ు కవితతోనే మాట్లాడడం మొదలుపె ట్టాడు. రెండేసి గంటలు... పుస్తకాలు, ఇతర విష యా...ు గురించీ చర్చ వాళ్ళిద్దరి మధ్యా జరగడం భాను...సాద్‌కు నచ్చలేదు.

ఓ...జు ఆదివారం కళ్యాణ్ మూడు గంట లకు ...చ్చాడు. అప్పుడ వాన పడ్తోంది. కవిత బజ్జీల... పళ్లెంలో వేసుకొచ్చి టీపాయ్ మీద పెట్టిం... టాపిక్ పెయింటింగ్స్ మీదకు మళ్లింది. కళ్యా... మాట్లాడ్తూంటే కవిత అతనివైపు చూసే తీరు... ఆమె మాటలకు మాటిమాటికీ ''యూ ఆర్ ...క్'' అంటూన్న కళ్యాణ్ తీరూ..గమనిం చాడు ...ానుప్రసాద్.

క...్యాణ్ వెళ్ళిపోయిన తర్వాత భానుప్రసాద్ చాలా ...లా ఆలోచించాడు.

...తి భోజనాలయ్యాక బెడ్రూంలోకి వచ్చిన భర్త... ''కవితా! కళ్యాణ్‌తో అన్నేసి గంటలు ఎం...ు మాట్లాడ్డం? నాకేం నచ్చలేదు'' అన్నాడు సడె...

క...త వింతగా చూసింది భానుప్రసాద్‌ని.

''...ాటిమాటికీ అతను నిన్నలా పొగడ్డం నాకే... నచ్చలేదు కవితా!'' అనడం ఇష్టం లేకున్...తల దించుకుని అన్నాడు.

...ంత ఆశ్చర్యంగా చూసింది కవిత.

''...తన్నెక్కువ ...ంట్ లైన్

చెయ్...కు'' కొంచెం చికా... అన్నాడు.

...మీ ఫ్రెండే కదా, మీరే చెప్పా...డి. నేనేం రమ్మన్లేదు కదా!'' అంద...ుభావంగా.

...ందేగానీ మనసులో చాలా ఆలోచిం చిం... అంటే భర్తలో అసూయ మొదలైం దన్న ...ాట. ఇన్నాళ్ళు ఊరుకుని ఇప్పుడు ఉవి...కన్నమాట. వెంటనే ఒక ఆలో చన ...ళుక్కున మెరిసింది ఆమె బు...ర్లో. మర్నాడే కళ్యాణ్‌కు ఫోన్ చేసింది. తన ఆలోచనని

# తెగువున్న మగువ!

కొంతమంది హీరోయిన్లు ఎంతో దూకు డుగా ఉంటారు. రియలిస్టిక్‌గా నటించడం అంటే వారికెంతో ఇష్టం. ఇప్పుడు చెబుతున్నది మల్లికా షెరావత్ గురించి. ఈమధ్య ఓ సినిమా షూటింగ్‌లో ఆమె అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. మర్డర్ చిత్రం షూటింగ్‌లో ఆమె డేర్ అండ్ డ్యాషింగ్‌గా ప్రవర్తించింది. ఇందులో కొన్ని రిస్కీ షాట్స్‌ని డూప్ ద్వారా చేయించా లని భావించిన దర్శకుడితో ఆ సీన్ తానే చేస్తా నని పట్టుపట్టి మరీ షాట్ ఓకే చేయించిందట. ఇంతకుముందు క్వాహిష్‌లో కూడా ఇలాగే ప్రవర్తించిన మల్లికా సెక్సీ తారగానే కాదు మంచి ధైర్యసాహసాలు,తెగువ ఉన్న మగువగా పేరు తెచ్చుకుంది.



అతనికి వివరించి చెప్పింది.

కళ్యాణ్ ఆ సాయంత్రం కొన్ని పెయింటింగ్స్‌తో వచ్చాడు. ''చూడండి ఎలా ఉన్నాయో'' అన్నాడు కవితకిచ్చి.

''చాలా బాగున్నాయి. కళ్యాణ్ ఇవన్నీ నాకేనా?'' అంది మురిపెంగా చూస్తూ. అక్కడే గుమ్మం దగ్గర నిలుచున్న భానుప్రసాద్ చటుక్కున కవితను చూశాడు.


''ఆ..నీకే...అవునూ నిన్ను కవీ అని పిలిస్తే నీకేమైనా అభ్యంతరమా?'' అన్నాడామె కళ్లలోకి సూటిగా చూస్తూ.

''నాకేం లేదు కానీ మీ ఫ్రెండ్‌కి ఉండొచ్చుకదా'' అంది.

''ఆ వాడికలాంటివేం ఉండవులే'' అంటూ భానుకేసి చూశాడు.

''ఆఁ. అదీ...'' అంటూ భాను ఏదో అనే లోపే కవిత

''ఈ పెయింటింగ్స్ బెడ్రూంలో అయితే




బాగుంటాయనుకుంట '' అంది బెడ్రూంలోకి దారితీస్తూ.

''ఔను కవీ. ఈ పె ంటింగ్ చూడు అభిసారిక అంటే తెలుసుకదా! అన్నాడు చిలిపిగా వెంటే వెళ్తూ కళ్యాణ్.

భానుప్రసాద్ కూ నుసరించాడు.



''నా దుకు తెలీదూ అష్టవిధ నాయి లో ఒకరు'' అంటూ బెడ్రూ లో గోడకు ఆ పెయింటిం హేంగ్ చేసి ''ఎలా ఉంది '' అంది కళ్యాణ్‌ను ఉద్దేశించి.

'' మాం అందం ఇనుమడింప '' అన్నాడు చలాకీగా.

ఉండబట్టలేక ''ఒరే కళ్యా ఈ ఆదివారం నీ భార్య ఏ సినిమాకో వెళ్ళక మా కెందుకురా!'' అని కవి

తను చూస్తూ-

''క తా మనం పిక్చర్ ప్రోగ్రాం వేసుకున్నాం కదా మర్చిపోయా ?'' అన్నాడు చిన్నగా కన్ను గీ .

'' నిమా పిక్చరా?'' అని

కవిత ఆశ్చర్యపోయి చూస్తూండగానే.

''ఆ వేసుంటాడు. మర్చిపోయావేమో కవీ నేను వెళ్లొస్తాన్లే'' అని వెళ్ళిపోయాడు కళ్యాణ్.

ఆ వెళ్ళినవైపే చూస్తూ ''పాపం చిన్నబుచ్చుకుని ఉంటాడు కళ్యాణ్. అయినా సినిమా ప్రోగ్రాం ఎపుడేశారు'' అంది భర్తను చూస్తూ.

''ఇందాకా అనుకున్నాను చెప్పడం మర్చిపోయాను. త్వరగా తయారవువెళ్దాం'' అన్నాడు.

కవిత ఇంకా ఆశ్చర్యం నుంచీ తేరుకోలేదు.

''వెళ్ళు తయారవు. నుంచున్నావేంటీ టైం ఆరవుతోంది'' అని తోసాడామెను.

కవిత తయారై వచ్చింది నమ్మబుద్ధికాకుండానే. సినిమాకు తీస్కెళ్ళి హోటల్లో భోజనం పెట్టించాడు భానుప్రసాద్.

ఇంటికి వచ్చాకా పడుకునేటప్పుడు బెడ్రూంలో హేంగ్ చేసిన పెయింటింగ్‌ను చూపిస్తూ ''అభిసారిక అంటే ఎవరు కవితా?'' అడిగాడు.

''అభిసారి అంటే ప్రియుని కోసం ఎదురు చూసే ప్రియురాలు'' అంటూ అష్టవిధనాయికల గురించీ, ఒక్కొక్కరి లక్షణాల గురించీ హృద్యంగా చెప్పింది కవిత.

భానుప్రసాద్ కన్నార్పకుండా చూస్తూ విన్నాడు. భర్తలో ఈ మార్పు చాలా ఆనందాన్నిచ్చింది కవితకు.

''ముదురు రంగు చీర కట్టుకున్నావేంటి? రాత్రిళ్ళు లైట్ కలర్స్ వేసుకుంటే మనసు హాయిగా ఉంటుంది. చక్కగా నిద్రపడుతుంది'' అంటూ కూర్చున్న ఆమెను వెనక్కు వంచాడు రెండు భుజాలనూ పట్టుకుని.

''లైట్...'' అంది సంశయంగా చూస్తూ.

''ఉండనీ, ఆ అభిసారిక వన్నెలు నీలో

## పోటీ

**సినిమాల సంఖ్య తక్కువైపోతున్న కొద్దీ హీరోయిన్స్ మధ్య పోటీ పెరుగుతోంది. ఇన్నాళ్లలా ఇ ుడు ఇక్కడ తిష్టవేసుకుని కూర్చోవడానికి వీల్లేకుండా ఉంది. ఐటం నెంబర్ సాంగ్ , స్పెషల్ అఫెక్ట్స్, అవసరం ఉన్నా లేకున్నా కొంచెం ఎక్స్‌పోజింగ్ ఇప్పుడు కామ అయిపోయింది. సినిమాల రాశి కన్నా వాసిని చూసేవారు తక్కువైపోయారు. మం సినిమా ఏదో అర్థంకానట్టుగా పబ్లిసిటీ పెరిగిపోయింది. ముందు ముందు ఎలా టి మార్పులు వస్తాయో అర్థంకాకుండా ఉంది' అంటోంది రమ్యకృష్ణ. దర్శకుడు కృష్ణ వంశీని పెళ్లాడినా ఆమె నటనలో అంతగా మార్పు కన్పించడం లేదు. ఆమెలో అప్ప ఈజ్ ఇప్పటికీ అలాగే ఉందంటున్నారంతా.**

...అంటూ మొదటిసారి వెలుగులో ... ఈ పరిస్థితికి ఆమె పెదవులు వణుకుతుంటే పెద ... చూపుడువేలితో రాస్తూ-

''పెదవులు వణికేదెందుకనీ'' అన్నాడు. ... సిగ్గుతో అతని చేతుల్ని గట్టిగా పట్టుకుంది. ఆమె చేతిని వదిలించి మీదకు చేరడంతోటే ''ప్లీజ్ లైట్ ఆపేయండీ'' అన్న ఆమె మాటలను సైతం ... చేయకుండా గడిపేడే గానీ... అంతా అయి ప... కు న్నప్పుడు మాత్రం నిద్రరాలేదు భానుప్రసాద్ ...

''అభిసారిక అంటే నీకు తెలుసు కదా!'' చిలిపిగా అన్న కల్యాణ్ మాటలే మరీ మరీ ... మనసును చికాకు పెట్టాయి. అట్నుంచీ ఇటు తిరిగాడు. అనాచ్ఛాదితమైన ఆమె వీపు భాగం, భుజాలు నున్నగా..., గుండెలను మాత్రం గుట్టుగా దుప్పటితో కప్పుకున్న అమాయకమైన ఆమె ముఖం తేటగా కన్పించి 'నా భార్య మంచిది' అని మనసులో అనుకుంటూ లైటాపి వచ్చి ... తను వెనుకనుంచీ గట్టిగా దగ్గరకు వాటేసుకుని ముందుకు తిప్పుకుని ఆమె గుండెల్లో తల ... వెచ్చగా పడుకున్నాడు.

అతనిలోని మార్పును స్పర్శ ద్వారా ... స్తున్న కవిత మరింత దగ్గరగా జరిగింది.

తెల్లారింది. భానుప్రసాద్ తొందరగా ... డు. పాలప్యాకెట్టు ఫ్రిజ్‌లో నుంచీ తీసి కాఫీ క... కవితను లేపాడు. కవితకు ఆశ్చర్యం వేసింది.

ఆఫీసుకి వెళ్లేటప్పుడు ''కవీ...సాయంత్రం త్వరగా వస్తాను. షాపింగ్‌కి వెళ్దాం రెడీగా ఉండు. ఆ లెమన్ ఎల్లో శారీ, అదే నువ్వు పెళ్లి చూపులకు కట్టుకున్నావే అది కట్టుకో'' అని వెళ్లిపోయాడు.

'కవీ' అన్న అతని పిలుపే చెవుల్లో ... మృతం పోసినట్లనిపించి వంటింట్లోంచీ పరిగెత్తుకువచ్చే లోపే భర్త వెళ్లిపోవడం నిరాశగా అన్పించింది.

ఆరోజు సాయంత్రం భానుప్రసాద్ ... రెడీయ్యారై బైట కవిత కోసం వెయిట్ చేస్తుండగా కల్యాణ్ ఏవో పూలమొక్కలతో వచ్చాడు.

''ఇవెందుకూ'' అన్నాడు భానుప్రసాద్ చిరాగ్గా.

''కవితకూ ఈ పూలమొక్కలంటే ప్రాణం అంది. వస్తూ ఉంటే దారిలో కన్పించాయి అందుకని కొనుక్కొచ్చా. కవీ...'' అంటూ ఇం... లోప లికెళ్ళబోయాడు. కవిత లోపల చీర కుచ్చిళ్లు కుదరక పెట్టుకునీ, విప్పీ అలా చేస్తూంది. కల్యాణ్ గొంతు విని ''ఆ వస్తున్నా'' అంటూ చీర గబగబా కట్టుకుంది. తలుపులు వేసి గడియపెట్టి బైటకు వచ్చింది.

ఈలోగా ''అవి అక్కడ పెట్టు నువ్వు నాతోరా!'' అంటూ లిఫ్ట్‌లోకి లాక్కెళ్లాడు కల్యాణ్‌ని భానుప్రసాద్.

''ఎక్కడికిరా భానూ''

''టాప్ ఫ్లోర్ ... మీదికి''

''ఎందుకురా ... అంత పైకి?'' అని కల్యాణ్ అంటున్నా వినకుండా లిఫ్ట్ క్లోజ్ చేసి టాప్ ఫ్లోర్ బటన్ నొక్కాడు.

పైకెళ్ళాకా ''...రా కొంప తీసి నన్నుగానీ ఇక్కడ నుంచీ తోస్తావా ఏంటి క్రిందకి?'' అని సరదాగా అంటూ భానుప్రసాద్ భుజం చరిచాడు కల్యాణ్.

భానుప్రసాద్ ...డీగా ఉండడం గమనించి-

''ఏమైందిరా భానూ? ఎందుకలా ఉన్నావు? ఎనీ ప్రాబ్లెమ్?'' ...డు కల్యాణ్ అనునయంగా.

''ఒరేయ్ నా ప్రాబ్లెమ్ నువ్వేరా! నా భార్య పిచ్చిదిరా. నా భార్య నాకు దూరమైతే నేను బ్రతకలేనురా! నీ భార్య జడపదార్థమని ఆ సరదాలు నా భార్యతో తీర్చుకోకురా'' అని ఆగాడు కల్యాణ్ సీరియస్‌గా చూస్తూండడంతో.

''ఆ..ఇంకా చెప్పరా...ఏం చెప్తావో. ఆగావేం? ఇంకా చెప్పు. ఏంటీ నా సరదాలు నీ భార్యతో తీర్చుకుంటున్నానా? నీ భార్యకేం కావాలో నువ్వెప్పుడైనా ఆలోచించావా? నీ భార్య నాకు పరిచయమైన మొదట్లోనే ''మీకు మంచి టేస్టుందండీ'' అని నేనంటే ''ఎన్ని మంచి టేస్టులుంటే ఏం లాభం గుర్తింపు ఉండాలిగానీ'' అని ఆమె అన్నప్పుడే అర్థం చేసుకున్నాను ఆమె వ్యక్తిత్వానికి నువ్వెంత విలువనిచ్చావో. ఆమె ఉనికికి నీవు విలువ ఇవ్వలేదు సరికదా..నేను మెచ్చుకుంటుంటే నేను వల వేసుకుంటానని భ్రమపడి భయపడుతున్నావు. ... అభద్రతా భావం నీకున్నప్పుడు, ఆమెను ఎలా ...దపరుచుకోవాలో నీకు తెలిసి ఉండాలే. ఆమె పనితనానికి నీ మెచ్చుకోలు మాత్రమే ఆమె ఆశించింది. ఆమె ఊహలను నీవు సాకారం చేస్తే ...కుంది. నీవామెకు ఏం చేశావు? ఆ గుర్తింపు, ఆ మెచ్చుకోలు నేను ఇచ్చాను. ఒకరి వ్యక్తిత్వాన్ని మెచ్చుకోవడం, గౌరవించడం తప్పు కాదే. నేనేం నీ భార్యను బుట్టలో వేసుకోలేదురా. నేను నా భార్యను ప్రేమిస్తాను. గౌరవిస్తాను. ఆమె ఒక జడపదార్థమైనా నా టేస్టులని గమనించి, నాకు నచ్చినట్టు ఉండడానికి ప్రయత్నిస్తుంది. నా అభిప్రాయాలకు అడ్డురాదు. ఖండించదు. నువ్వు కూడా నీ భార్యలోని 'వ్యక్తి'ని గుర్తించి ఆమెను ప్రోత్సహించు. నీ జీవితాన్నీ, నీ భవిష్యత్తునీ నువ్వే ఆహ్లాదకరంగా మార్చుకో'' అనేసి గబగబా అడుగులేసుకుంటూ కిందికి వెళ్ళిపోయాడు కల్యాణ్.

సిగ్గుతో ...టమాటరాక తలదించుకుని నించున్నాడు భానుప్రసాద్. కల్యాణ్‌ని భర్త ఎందుకలా పైకి తీసుకెళ్లాడా అని కీడు శంకించి, గాభరాగ పైకి వచ్చి మెట్ల తలుపుచాటున నించుని అంతా విన్న కవిత భానుప్రసాద్ ఎదుటకొచ్చి నిలబడింది.

''నన్ను.. నన్ను క్షమించు కవీ'' అన్నాడు మొహమాటంగా తలదించుకుని.

''అంటే మీరు 'నన్ను' తెలుసుకున్నారన్న మాట'' అంది కవిత.

''నిజంగా నన్ను క్షమించు కవీ'' అన్నాడీసారి ఆమె కుడిచేతిని పట్టుకుని అరచేతిని నొక్కుతూ.

''కల్యాణ్ మంచివాడండీ అనవసరంగా తొందరపడ్డారు'' అంది కవిత అతని చెయ్యిని నొక్కుతూ. ''అవును మంచి ఫ్రెండ్‌వాడు. నా కళ్ళు తెరిపించాడు'' అని కవిత చేతిని ముద్దుపెట్టుకున్నాడు భానుప్రసాద్.

మనసులోనే కల్యాణ్‌కు 'థాంక్స్' చెప్పుకుంది కవిత భానుప్రసాద్‌ను మనసారా కౌగిలించుకుంటూ.

☆

## శిల్పా సలహాలు

సినిమాల నిర్మాణంలో అప్పటికీ ఇప్పటికీ ఎన్నో మార్పులొచ్చాయి. 'సినిమా నిర్మించడం ఎంత ముఖ్యమో దాని గురించి ప్రేక్షకులకి తెలియజేసి వారిని థియేటర్లకి రప్పించడం కూడా అంతే ముఖ్యం. సినిమా బడ్జెట్ పెరిగిపోవడానికి ఇది కూడా ప్రధాన కారణం' అంటోంది శిల్పాషెట్టి. 'సినిమాల నిర్మాణం ఇప్పుడు వేగవంతమైంది. దానికి తగ్గట్టుగా ప్లాన్ చేసుకోకపోతే బడ్జెట్ తలక్రిందులై సినిమా నిర్మాణం అస్తవ్యస్తమవుతుంది' అని కూడా అంటోంది.

